



నేటి దినపత్రిక **సూర్య** www.suryaa.com

**19** వ వసంతంలోకి ...

**ఎన్టీఆర్ కృష్ణా**

సోమవారం 27 అక్టోబర్ 2025 పేజీలు 8





# తెల్లార్లూ బార్లా...

## మరీ ఇంత ఘోరంగానా..?

సమయపాలన లేకుండా బార్‌లలో మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని ఎక్సైజ్ శాఖ అధికారులు పదే పదే ఉకదంపుడు ఉపన్యాసాలిస్తుంటే నిజంగానే చాలా స్ట్రిట్ గా రూల్స్ అమలు చేస్తున్నారవేనని నేటి దినపత్రిక సూర్య టీం బార్‌ల వద్ద స్టింగ్ ఆపరేషన్ చేసింది. పాలవాడి కన్నా బార్లే ముందుగా తెరవడంపై షాక్‌కు గురైంది. సింగినగర్ నుంచి కండ్రిక దాకా బార్లు బార్లా తెరిచి తెల్లవారుజామునుంచే మద్యం విక్రయాలు చేస్తున్నారు. పదుల సంఖ్యలో మందుబాబులు ఫ్లూటుగా మద్యం సేవించి నానా యాగీ చేసేస్తున్నారు. కాని ఎక్కడా ఎక్సైజ్ శాఖ అధికారులు కాని లా అండ్ ఆర్డర్ పోలీసులు కాని కానరాకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది...

(విజయవాడ బ్యూరో, అక్టోబర్ 26, మేజర్ న్యూస్)

- కల్తీ మద్యంతో మేల్కొనని ఎక్సైజ్ శాఖ
- పాల ప్యాకెట్ కన్నా ముందుగానే మద్యం లభ్యం
- సింగ్‌నగర్, పైపుల రోడ్డు, కండ్రిక ప్రాంతాల్లోని బార్‌లలో అడ్డగోలుగా మద్యం విక్రయాలు
- నేటి దినపత్రిక సూర్య స్టింగ్ ఆపరేషన్‌లో వెలుగులోకి వాస్తవాలు
- అన్నపూర్ణ, అలేఖ్య, కిక్ బార్‌లలో ఉదయాన్నే పదుల సంఖ్యలోనే మందుబాబులు
- నెలా నెలా మాముళ్ళు... అందుకే ఈ బార్‌ల వైపు అధికారులు కన్నెత్తి చూడడం లేదా?

వివరాలు 2లో

## గీత కార్మికుల వెతలు తీర్చండి

**బాధితులకు పరిహారం ఇప్పించి గీతకార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోండి**

**ఎక్సైజ్ శాఖ నూతన కమిషనర్ శ్రీధర్‌కు రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ 'వీరంకి' వినతి**



**పామర్రు మేజర్ న్యూస్ :** గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి, అణచివేతకు గురైన కల్లుగీత కార్మికుల వెతలు తీర్చాలని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి ఎక్సైజ్ శాఖ నూతన కమిషనర్ శ్రీధర్ కు విన్నవించారు. కలుగీత, కొబ్బరిదింపు సయమాలలో ప్రమాదవశాత్తూ చెట్లపై నుండి జారిపడి ప్రాణాలు కోల్పోయి కుటుంబపెద్ద దూరమై జీవనభృతి లేక అన్నమో రామచంద్రా మిగతా 2లో...

## మండల స్థాయిలో విపత్తు స్పందన బృందాలు

- గ్రామ, వార్డు సచివాలయం యూనిట్‌గా నిరంతరం అప్రమత్తం
- తుపాను జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించండి
- ఎక్కడా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించకూడదు
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, అక్టోబర్ 8, మేజర్ న్యూస్ :** మొంథా తుపాను హెచ్చరికల నేపథ్యంలో ఎక్కడా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించకుండా మండల స్థాయిలో విపత్తు స్పందన బృందాలతో పాటు గ్రామ, వార్డు సచివాలయం యూనిట్‌గా సిబ్బంది పటిష్ట సమన్వయంతో, ముందు జాగ్రత్తలతో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. ఆదివారం కలెక్టర్ లక్ష్మీశ.. ఆర్‌డీవోలతో పాటు రెవెన్యూ, విద్యుత్, ఇరిగేషన్, పౌర సరఫరాలు, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, మునిసిపల్ తదితర శాఖల అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృష్ణా నదితో పాటు వాగులు వంకల్లో నీటి ప్రవాహాలను పర్యవేక్షిస్తూ.. అటువైపు ఎవరూ వెళ్లకుండా చూడాలన్నారు. వర్షాలు, గాలుల సమయంలో ప్రయాణాలు చేయకుండా అవగాహన కల్పించాలని.. 2

(మొదటిపేజీ తరువాయి)



## గీత కార్మికుల వెతలు తీర్చండి

అంటూ అర్ధాకలితో అల్లాడుతున్న బాధిత కుటుంబాలకు, ప్రమాదాలకు గురై అంగవైకల్యంతో, కాళ్లు, చేతులు ఇతర శరీర భాగాలు విరిగిమంచానికే పరిమితమైన ఎందరో అభాగ్యులు రోడ్డునపడ్డారని, అటువంటి వారికి గత వైసీపీ ప్రభుత్వ సమయంలో రావాల్సిన పరిహారాలు ఇప్పించి బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్పొరేషన్ డైరెక్టర్ శౌంఠి శివరామప్రసాద్ తో కలిసి గురుమూర్తి ఎక్సైజ్ శాఖ నూతన కమిషనర్ శ్రీధరను కలిసి దుశ్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గీతకార్మికుల సమస్యలపై వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగాకమిషనర్ శ్రీధర్ తో గురుమూర్తి మాట్లాడుతూ కల్లుగీత కార్మికుల సమస్యలను గత ప్రభుత్వం పట్టించుకోలేదేని, 2019 నుండి 2024 వరకు వారిని పట్టించుకోలేదని, తాటి చెట్టు పైనుండి పడిపోయిన కార్మికులకు, చనిపోయిన వారికి, గాయాల పాలైన వారికి సాయం అందలేదని, బాధిత కుటుంబాలు చేసుకున్న వినతులను పరిశీలించి తక్షణమే పాత బకాయిలన్నీ ప్రభుత్వం ద్వారా ఇప్పించి కల్లుగీత కార్మికులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే గీత కార్మికులకు సాంకేతిక పరికరాలు (ఉపకరణాలు) అందించాలని, ఆదరణ పథకం ద్వారా గీత కార్మికులకు లబ్దిచేకూర్చాలని కోరారు. తమ కూటమి ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులన్నీ పునఃపరిశీలన చేసి తమ పరిధిలో బాధిత వర్గాలకు న్యాయం చేయాలన్నారు. దీనిపై ఎక్సైజ్ శాఖ నూతన కమిషనర్ శ్రీధర్ స్పందిస్తూ బాధిత వర్గాలకు న్యాయం జరిగేలా అన్నిచర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్టు గురుమూర్తి పేర్కొన్నారు. బాధిత గీతకార్మిక కుటుంబాలకు ప్రభుత్వపరంగా, గౌడ కార్పొరేషన్ పరంగా అన్ని విధాలా అందుబాటులో ఉంటామన్నారు. గీత కార్మికుల సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసువెళతానని, తాటిచెట్ల పెంపకం, తాటిబెల్లంకు మార్కెటింగ్ సదుపాయం, ఆదరణ పథకం ద్వారా గీత కార్మికులు, కొబ్బరి దింపు కార్మికులకు ఉపకరణాల పంపిణీకి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా గురుమూర్తి పేర్కొన్నారు.

### మండల స్థాయిలో
## విపత్తు స్పందన బృందాలు



పశువులను చెట్ల కింద, స్తంభాలతో కట్టకుండా చూడాలని పేర్కొన్నారు. రైతులకు అందుబాటులో ఉండి అవసరమైన సహాయసహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. వైద్య సంరక్షణ అవసరమైన రోగులు, గర్భిణీలను సమీప ఆసుపత్రుల్లో చేర్చాలని సూచించారు. అధికారులు, సిబ్బంది 24X7 పాటు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని.. ఏదైనా అత్యవర పరిస్థితి ఉంటే కమాండ్ కంట్రోల్ కేంద్రం (91549 70454)కు నివేదించాలని సూచించారు. ప్రమాదకరంగా ఉన్న హోర్డింగులను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా శిథిలావస్థలో ఉన్న భవంతులను గుర్తించి అందులో ఎవరూ ఉండకుండా.. పునరావాస శిబిరాలకు తరలించి అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. చేపల వేటకు నదిలోకి మత్స్యకారులు వెళ్లకుండా ఆయా గ్రామాల ప్రజలకు హెచ్చరికలు జారీచేయాలన్నారు. ఒకవేళ చెట్లు, స్తంభాలు ఎక్కడైనా పడిపోతే వెంటనే తొలగించేందుకు అవసరమైన సామగ్రిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ముందు జాగ్రత్తగా కొత్త స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. విధుల నిర్వహణలో నిబద్ధత, నిరంతర అప్రమత్తతే ప్రజల భద్రతకు భరోసానిస్తుందని.. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని పనిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. టీసీలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి తదితరులు పాల్గొన్నారు.

**తుపాను కమాండ్ కంట్రోల్ కేంద్రాల ఫోన్ నెంబర్లు**

కలెక్టర్ కార్యాలయం (91549 70454)
విజయవాడ ఆర్డీవో కార్యాలయం: 0866 2574454
నందిగామ ఆర్డీవో కార్యాలయం: (78930 53534)
తిరువూరు ఆర్డీవో కార్యాలయం: (83098 36215)

# తెల్లార్లూ బార్‌లా.... మరీ ఇంత ఘోరంగానా..?








**విజయవాడ బ్యూరో, అక్టోబర్ 26, మేజర్ న్యూస్ :** మందుబాబులకు అడ్డాగా పైపుల రోడ్డు, సింగ్‌నగర్, కండ్రిక ప్రాంతాల్లోని బార్లు మారిపోయాయి. 24 గంటలు మద్యం కావాలంటే ఒకప్పుడు బస్టాండ్ లేదా బెంజిసర్కిల్ ప్రాంతాల పేర్లు చెప్పేవారు తాజాగా సింగినగర్ నుంచి నున్న దాకా ఏ బార్ కి వెళ్ళి అడిగినా మద్యం 24 గంటలు దొరకుతుంది అని చెబుతున్నారు అంటే ఇక్కడ మద్యం ఎంత విచ్చలవిడిగా దొరకుతుందో అర్థం చేసుకోవచ్చు. సాధారణంగా కల్తీ మద్యం రాజకీయ ప్రకంపణలు సృష్టించింది. ఇప్పటిదాకా 13 మందికి పైగానే కల్తీ మద్యం వ్యవహారంలో నిందితులుగా ఉన్నారు. ఎనిమిది మందిని పైగా అరెస్ట్ చేశారు. మరోవైపు మరికొంతమందిని అరెస్ట్ చేసేందుకు రంగం సిద్ధం చేశారు. ఈ వ్యవహారంలో ఎక్సైజ్ పోలీసుల అలసత్వం బయటపడడమే కాకుండా వైన్స్, బార్‌లలో రెగ్యులర్‌గా చెక్ చేయకపోవడంతో వీరి నిర్లక్ష్యం బయటపడిందని వైసీపీ ఆరోపిస్తుంది. ఇదిలా ఉంటే తెల్లవారుజామున ఐదు గంటలకే బార్లు తెరవడం అది కూడా నడిరోడ్డుపై అందరూ చూస్తుండగానే మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. సాధారణంగా ఉదయం 11 గంటల తర్వాత రాత్రి పూట 12 గంటల వరకు మాత్రమే మద్యం విక్రయాలు బార్‌లలో జరపాలి. కాని నిబంధనలకు తిలోదకాలు ఇస్తూ అటు అన్నపూర్ణ బార్, అలేఖ్య బార్, కిక్ బార్‌తో పాటు చుట్టుప్రక్కల ఉన్న బార్‌లలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు చేస్తున్నా అటు ఎక్సైజ్ శాఖ అధికారులు కాని ఇటు అజిత్ సింగినగర్, నున్న పోలీసులు పట్టించుకోకపోవడంతో ఉదయాన్నే స్కూలు పిల్లలు స్కూల్‌కు వెల్తున్న సమయంలో పనుల నిమిత్తం వెళ్ళే మహిళలు బార్‌ల ముందు నుంచే వెల్తుండడంతో అనేక రకాలుగా ఇబ్బందులు పడుతు న్నామని చెబుతున్నారు. మరి ముఖ్యంగా బార్‌లపై ఎక్సైజ్ పోలీసులు ఎప్పటి కప్పుడు నిఘా ఉంచాలి. అర్ధరాత్రి లా అండ్ ఆర్డర్ సమస్య వస్తుందని సమ యం దాటగానే స్థానికంగా ఉన్న పోలీసులు అటు వైన్ షాపులు, బార్ షాపుల వద్దకు వెళ్ళి మరీ బలవంతంగా మూయిస్తారు. కాని ఉదయాన్నే తెరిచి అమ్ము తుంటే ఎందుకు పట్టించుకోవడం లేదన్న ప్రశ్న తలెత్తుతుంది.

**కానరాని ఎక్సైజ్, లా అండ్ ఆర్డర్ పోలీసులు**

వేకువజామునుంచే సింగినగర్, కండ్రిక, పైపుల రోడ్డు పరిసర ప్రాంతాల్లోని బార్‌లలో మద్యం విక్రయాలు యధేచ్ఛగా చేస్తున్నా అటు ఎక్సైజ్ శాఖ అధికారులు కాని ఇటు లా అండ్ ఆర్డర్ పోలీసులు కాని కానరాకపోవడం కొసమెరుపు. రాత్రిళ్ళు సమయం ముగిసినా తెల్లవారుజామునే బార్లు తెరిచినా వీరు మాత్రం ఎక్కడ కనిపించడం లేదన్నా ఆరోపణలు వినిపిస్తున్నాయి. మాముళ్ళ మత్తులో జుగుతున్నందునే తెల్లార్లు బార్లు తెరిచి మద్యం విక్రయాలు జరుపుతున్న చోద్యం చూస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. తాజాగా కల్తీ మద్యం వ్యవహారంతోనైనా అధికారులు సీరియస్‌గా వ్యవహరిస్తారేమోనని అనుకుంటే తాజాగా బార్‌లలో పరిస్థితిని చూస్తుంటే నిజంగానే ఔరా అనిపించేలా ఉంది. చూడాలి ఇప్పటికైనా అటు ఎక్సైజ్, ఇటు లా అండ్ ఆర్డర్ పోలీసులు ఏ మేరకు స్పందిస్తారేమోనని...

# రౌడీషీటర్‌లకు, సస్పెక్ట్‌లకు కౌన్సిలింగ్





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు ఆదివారం పోలీసు కమిషనరేట్ పరిధిలోని అన్నీ పోలీసు స్టేషన్ల, టాస్క్ ఫోర్స్ కార్యాలయంలలో అయా పోలీసు అధికారులు వారి వారి సిబ్బందితో కలిసి ఆయా పోలీసు స్టేషన్ పరిదిలోని రౌడీషీటర్ లకు, లా & ఆర్డర్, క్రైమ్ సస్పెక్ట్ లకు, చెడునడత కలిగిన వ్యక్తులకు వివిధ సమయాలలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎలాంటి నేరాలకు పాల్పడకుండా నేర ప్రవృత్తిని మాని మంచి నడవడికతో, సత్ప్రవర్తనతో మెలగాలని, ఎటువంటి అసాంఘిక కార్యక్రామాలలో పాల్గోవడం చేయరాదని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అంతేకాకుండా గంజాయి, ఇతర మత్తు పదార్ధాల వినియోగం, అక్రమ రవాణా చేయకుండా సత్ ప్రవర్తన మార్గంలో నడవాలని, ప్రతి ఒక్కరు చెడు వ్యసనాలను దూరం చేసుకుని మంచి ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ప్రతి ఒక్కరిపై పోలీస్ వారి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎవ్వరైనా ఎక్కడైనా గొడవలు, ఇతర నేరాలలో పాల్గొంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.









# అనాథ వృద్ధులకు సేవ చేయటం మహద్భాగ్యం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్:** కన్న బిడ్డల ఆదరణకు నోచుకోని వృద్ధులకు సేవ చేయటం మహద్భాగ్యమని మండలి వెంకట్రామ్ అన్నారు. ఆదివారం ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి సంద ర్భంగా జనసేన పార్టీ నాయకులు గాజుల పోతురాజు ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వ ర్యంలో బాపట్ల జిల్లా నగరం మండలం అల్లపర్రు గ్రామంలోని వృద్ధాశ్రమానికి సహాయం చేశారు. వెంకట్రామ్ చేతులమీదుగా ఆశ్రమంలోని వృద్ధులకు రూ.15వేలు వ్యయంతో బియ్యం, నిత్యావసర సరుకులు, చిరు తిండ్లు, కూరగా యలు, పండ్లు తమవంతు సహాయంగా అందచేశారు. మారుమూల గ్రామం లో ఉన్న వృద్ధాశ్రమం గురించి తెలుసుకుని, ఇక్కడి వృద్ధుల కోసం సహాయం అందించిన గాజుల పోతురాజు మిత్రబృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా వెంకట్రామ్ వృద్ధాశ్రమాన్ని పరిశీలించారు. ఆశ్రమ నిర్వాహకులు అల్లపర్తి సాంబయ్య – గుణసుందరి మాట్లాడుతూ 2011 నవంబర్ 20వ తేదీ తాము ఏర్పాటు చేసిన ఈ "సొసైటీ ఫర్ అన్ కేర్డ్ పీపుల్, ఆర్ఫన్స్, రూరల్ ట్రైబ్స్ సపోర్ట్ – చేయూత" వృద్ధాశ్రమాన్ని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్ర సాద్ చేతులమీదుగా ప్రారంభించారని వివరిస్తూ, ఆశ్రమ ప్రాంగణంలోని నాటి శిలాఫలకం చూపించారు. నాడు బుద్ధప్రసాద్ సుహస్తాలతో రేకుల షెడ్డులో ఏర్పాటు చేసిన ఆశ్రమం ఆయన హస్తవాసితో తదుపరి పక్కా భవనంగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. వృద్ధాశ్రమ నిర్వహణకు తమకు బుద్ధప్రసాద్ ఎంతగానో ప్రోత్సాహం అందించారని తెలిపారు. ఇప్పుడు వారి కుమారుడు మండలి వెంకట్రామ్ తమ ఆశ్రమాన్ని సందర్శించటం, మండలి అభిమానుల ద్వారా సంతోషదాయకం అన్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు అల్లపర్తి సాంబయ్య – గుణసుందరి దంపతులను వెంకట్రామ్ ఘనంగా సత్కరించారు. రసాలయ సమితి కార్యదర్శి, విశ్రాంత హెచ్ఎం డాక్టర్ కోడె గౌరీశంకర్ మాట్లాడుతూ అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధి, రాష్ట్ర ప్రగతిలో మండలి కుటుంబం పాత్ర కీలకం అన్నారు. మండలి వెంకట కృష్ణారావు విద్యా శాఖ మంత్రిగా అవనిగడ్డలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ శిక్షణ ద్వారా తాను ప్రభుత్వ ఉపాధ్యాయుడిని అయినట్లు గౌరీశంకర్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ ఛైర్మన్ మల్లెల రామచంద్రరావు, గాజుల పోతురాజు ఫ్రెండ్స్ నున్న సుబ్బారావు, చిలక శ్రీను, గురివిందపల్లి అనిల్, దీవి శ్రీను, పాగోలు లంకేశ్వరావు (బాబీ )తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత కాలంలో వ్యాధిని గుర్తిస్తే నివారణ సులభం : డాక్టర్ అన్వర్

**పామర్రు మేజర్ న్యూస్:** ప్రజలకు వచ్చే వ్యాధులలో దేనినైనా నిర్ణీత కాలంలో గుర్తించగల్గితే నివారణ సులభతరం కాగలదని ప్రముఖ వెరికోసిస్ నరాల వ్యాధి నిపుణులు డాక్టర్ అన్వర్ పేర్కొన్నారు. పామర్రు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక లయన్స్ క్లబ్ ఆడిటోరియం లో హైదరాబాద్ అవిస్ హాస్పిటల్ వారిచే వెరికోసిస్ వ్యాధి నివారణ వైద్య అవగాహనా శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాళ్ళలో నరాలు ఉబ్బితే తక్షణమే వైద్యున్ని సంప్రదించాలని, వ్యాధిని ముదర పెట్టు కోరాదని సూచించారు. పామర్రు లయన్స్ క్లబ్ అధ్యక్షులు నవులూరి వెంకయ్య అధ్యక్షతన జరిగిన ఈ వైద్య శిబిర సభలో వెరికోసిస్ వ్యాధి అవగాహనా కౌన్సిలర్ జియా, లయన్స్ కార్యవర్గ ప్రతినిధులు డా. బి. వి. అప్పారావు, డా. జి. విక్టర్ పాల్, కూనపరెడ్డి చంద్రశేఖర్, పి.ఎం.ఎస్.ప్రసాద్, బైసాని నాగేశ్వరరావు, లంకపల్లి శ్రీనివాస్, తోట రమేష్, పెరుమాళ్ళ రాధాకృష్ణ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా 89మంది వ్యాధిగ్రస్తులను పరీక్షించి వ్యాధి నివారణ చర్యలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను విశదీకరించారు.




# దివిసీమలో విద్యా విస్తరణకు కృష్ణారావు కృషి మరువలేనిది



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దివిసీమలో విద్యా విస్తరణకు కృష్ణారావు కృషి మరువలేనిదని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ బి ఉమారాణి అధ్యక్షతన దివిసీమ విద్యా ప్రదాత, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలను పురస్కరించుకుని ఏర్పాటుచేసినసంస్మరణ సభ లో స్వర్గీయ మండలి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివిసీమలోని 22వేల మంది మత్స్యకారులు, ఇరవై వేల మంది ఎస్సీలు, పది వేల మంది బీసీల కుటుంబాల్లో విద్యా వెలుగులు నింపేందుకు కృషి చేశారన్నారు. అవని గడ్డలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు కోసం ప్రజలను చైతన్యపరిచి మండలి వెంకట కృష్ణారావు విరాళాలు సేకరించి, 1969లో అవనిగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాలను అప్పటి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పీవీ నరసింహారావుతో ప్రారంభింప చేశారని తెలిపారు. నాటి అవనిగడ్డ పరిషత్ హయ్యర్ సెకండరి స్కూల్ భవనాల్లో ఇంటర్ కళాశాల ప్రారంభించి, హయ్యర్ క్లాసుల కోసం అవనిగడ్డ, కొత్తపేట, పులిగడ్డల్లో యూపీ స్కూళ్ళు ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రిగా అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశారని తెలిపారు. దివిసీమ ఎందరో మహోన్నతుల చరిత్ర స్వంతం చేసుకుని ఉందని, వారిని స్ఫూర్తిగా తీసుకుని నేటితరం యువత తాము అడుగుపెట్టే రంగాల్లో అద్వితీయులుగా ఎదిగి, దివిసీమ చరిత్ర దేదీప్యమానంగా కొనసాగించాలని పిలుపునిచ్చారు. కృష్ణారావు చిత్రపటానికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ విద్యార్థులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. కళాశాల విద్యార్థులు వెంకట్, దీప్తి, రమ్యశ్రీ , గంగాభవాని, ఝాన్సీ మండలి వెంకట కృష్ణారావు జీవితంలోని వివిధ ఘట్టాలను పద్యాలు, కవితల రూపంలో తెలియజేశారు. జూనియర్ కళాశాల తెలుగు అధ్యాపకులు పూషడపు సుబ్బారావు మండలి వారి సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, భాషా సేవల గురించి తెలియజేశారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రిగా అనేక కీలక నిర్ణయాలతో ఉపాధ్యాయ వృత్తికి గౌరవం తెచ్చిన మహనీయుడు అన్నారు. ఈ సందర్భంగా కళాశాల పూర్వ విద్యార్థులు 2025 మెగా డీఎస్సీలో ఉపాధ్యాయులుగా ఎం పికైన వై.దీప్తి (కొత్తపేట )ఎం .కృష్ణకుమారి (పులిగడ్డ), ఓ రవి కుమార్ (ఎడ్లం క) కె.మధుకృష్ణ (అశ్వారావుపాలెం), సుధీర్ (అశ్వారావుపాలెం), సత్యవతి (అశ్వారావుపాలెం) లను ఎమ్మెల్యే చేతులమీదుగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు యాసం చిట్టిబాబు, ఐక్యూఏసీ కోఆర్డి అంకారావు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, మెగా డీఎస్సీ 2025 విజేతలు వారి బంధువులు హాజరయ్యారు.




## 27న పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమం రద్దు

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** మొంథా తుఫాన్ నేపథ్యంలో వాతావరణ శాఖ హెచ్చరికలను దృష్టిలో పెట్టుకుని ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమిషనరే ట్‌లో ది.27.10.2025 తేదీన నిర్వహించవల్సిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి. జి. ఆర్. ఎస్.) కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27– 29 వరకు భారీ వర్షాలతో పాటు ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని ఈ నేపథ్యంలో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది అందరూ ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉన్న కారణంగా పి. జి. ఆర్. ఎస్. కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు తెలిపారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రద్దు




**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** మొంథా తుపాను నేపథ్యం లో వాతావరణ శాఖ హెచ్చరికల దృష్టిలో పెట్టుకుని, ఈ నెల 27వ తేదీన నిర్వహించవలసిన ప్రజా ఫిర్యా దుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం రద్దు చేశారని విజయ వాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27 వ తేదీ నుండి 29 తేదీ వరకు భారీ వర్షాలతో పాటు ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని ఈ నేపథ్యంలో అధికారులు అందరూ క్షేత్ర స్థాయి లో ప్రజలకు అందుబా టులో ఉండాల్సిన అవసరం ఉన్న కారణంగా, ప్రజల భద్రత దృశ్య ఈ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను రద్దు చేశామని తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాల్సిందిగా విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ప్రకటన లో కోరారు.

## 27వ తేదీన ఎన్ టీ ఆర్ జిల్లాలో పీజీఆర్ఎస్ రద్దు


**విజయవాడ, అక్టోబర్ 8, మేజర్ న్యూస్ :** మొంథా తుపాను నేపథ్యం లో వాతావరణ శాఖ హెచ్చరికల దృష్టిలో పెట్టుకుని జిల్లాలో ఈ నెల 27వ తేదీన నిర్వహించవలసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27 వ తేదీ నుండి 29 తేదీ వరకు భారీ వర్షాలతో పాటు ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని ఈ నేపథ్యం లో జిల్లా అధికారులు తో పాటు డివిజన్ మండల స్థాయి అధికారులు అందరూ క్షేత్ర స్థాయి లో ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉన్న కార ణంగా పి జి ఆర్ ఎస్ కార్యక్రమాన్ని రద్దు చేశామని తెలిపారు. ఈ విషయా న్ని ప్రజలు గమనించాల్సిందిగా జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ప్రకటన లో కోరారు.

## నవంబర్ 1న దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయ్ మీద దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో హైదరాబాదులో దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన లక్షలా దిమందితో జరుగుతుందని గన్నవరం నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఎం.ఎస్. పి ఇంచార్జ్ మంద వేణు మాదిగ అన్నారు గన్నవరం నియోజకవర్గ స్థాయి సమావేశం స్థానిక సిఎస్ఐ కమ్యూనిటీ హాల్ లో జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ దాడి చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి ఏ వ్యవస్థ ముందుకు రాకపోవడం అత్యంత ఆందోళనకరణ అంశమని దాడికి గురైన వ్యక్తి దళితుడైనందువలన ఏ వ్యవస్థ ముందుకు రావట్లేదని దళితులు ఏ స్థాయిలో ఉన్న వివక్ష తప్పదని ఏ విభక్షణ ఎదుర్కోవటం దళితుల ఆత్మ గౌరవంతో ముడిపడి ఉందని అందుకోసమే హైదరాబాదులో దళితుల ఆత్మ గౌరవ ప్రదర్శన విజయవంతం చేయాలని అందుకు నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పి మం డల ఇంచార్జ్ కోర్ల గడ్డ దేవదాసు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు తగరం విజయకుమార్ మాదిగ, బహునెల తిరుపతిరావు పరస చైతన్య, కంతేటి జనార్దన్ రావు ఉయ్యూరు రమేష్, పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

## కార్తీక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**పామర్రు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కను మూరు గ్రామంలో పసు మర్తి కార్తీక్ తండ్రి ఇటీ వల మరణించగా పామ ర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆదివారం వారి ఇంటికి వెళ్ళి కుటుం బ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కార్తీక్ తండ్రి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గుపాటి ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మంచినీరు, పాలు, పెరుగు, పండ్లు, కూరగాయలు, రెడీ టు ఈట్ ఆహారం ముందస్తుగానే సమకూర్చుకోవాలి

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో తుఫాన్ కారణంగా ఈనెల 27 నుండి 29వ తేదీ వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలందరూ వారికి కావలసిన మంచినీరు, పాలు, పెరుగు, పండ్లు, కూరగాయలు, రెడీ టు ఈట్ ఆహారం ముందస్తుగానే సమకూర్చుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. అంతేకాకుండా తుపాను కారణంగా విద్యుత్ సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున ముందుగానే పవర్ బ్యాంకు, మొబైల్లను పూర్తిస్థాయిలో ఛార్జింగ్ పెట్టుకుని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అలాగే కొవ్వొత్తులు, బ్యాటరీ లైట్లు, చార్జింగ్ ఎమర్జెన్సీ లైట్లు అందుబాటులో ఉంచుకోవాలనీ కలెక్టర్ తెలిపారు. భారీ వర్షాల కారణంగా ఆ రోజుల్లో జిల్లా ప్రజలు అత్యవసరమైతే తప్ప ఎవరూ కూడా ఇంటి నుండి బయటకు వెళ్ళరాదని ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం పేదల వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆదివారం స్థానిక ఎ ఎమ్మెల్యే కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ 67 మంది లబ్దిదారులకు రూ.53,24,683 సహాయాన్ని చెక్కుల రూపంలో అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఇప్పటికి 21విడతల్లో 749మంది లబ్దిదారులకు రూ.5,58,59,304 సీఎం ఆర్ఎఫ్ సహాయం అందచేసినట్లు వివరించారు. పేదలు తాము అత్యవసరంగా పొందిన వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సహాయం కోసం పంపే దరఖాస్తులను సాధ్యమైనంత వేగంగా పరిష్కారం చేస్తూ సీఎంఆర్ఎఫ్ సహాయం అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లబ్దిదారుల తరపున ఎమ్మెల్యే ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో మండలి వెంకట్రామ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో జనసేనను బలోపేతం చేయండి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** గ్రామాలలో జనసేన పార్టీని బలోపేతం చేసి పార్టీకి మంచి పేరు తెచ్చేలా పని చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే కార్యాలయంలో వెలువోలు గ్రామ జనసేన అధ్యక్షుడు కోనేరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘంటసాల మండలం గోగినేనిపాలెం గ్రామ జనసైనికుడు కుంపటి నాగశ్రీను తన బంధుమిత్రులు, గ్రామస్తులు 12మందిని జనసేన పార్టీలో చేర్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ వారికి జనసేన కండువాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చోరగుడి రవి, కొడాలి నరేంద్ర, కుంపటి వెంకన్న, నాగ గోపి, బన్నీ, నాగమల్లేశ్వరరావు, సుబ్బారావు, రమేష్, నాగరాజు, సురేష్, చోరగుడి చిన్న సాంబయ్య జనసేన పార్టీలో చేరారు.

## మంగినపూడి బీచ్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆదివారం ఉదయం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మంగినపూడి బీచ్‌ను సందర్శించి అక్కడి వాతావరణ పరిస్థితులను పరిశీలించారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఈ నెల 27 నుంచి 29వ తేదీ వరకు జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్న భారత వాతావరణ కేంద్ర హెచ్చరికల నేపథ్యంలో ఆయన సముద్ర తీరాన్ని సందర్శించి అలలు తాకిడిని పరిశీలించారు. తీర ప్రాంతంలోని మత్స్యకారులు వేట కోసం సముద్రంలోకి వెళ్లకుండా అప్రమత్తం చేయాలన్నారు. బీచ్ ప్రాంతంలో పర్యవేక్షణలో ఉన్న భద్రత పోలీస్ సిబ్బందితో మాట్లాడి సందర్శకులు ఎవరినీ కూడా లోపలకు అనుమతించవద్దని, నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మచిలీపట్నం ఆర్డీవో కే స్వాతి, మత్స్య శాఖ జిల్లా అధికారి అయ్యా నాగరాజా, రెవెన్యూ అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# కలియుగంలో భక్తుని కోసం సాక్షాత్కరించిన భగవంతుడు

### ఈనెల అక్టోబర్ 31 నుండి నవంబర్ 5వ తేదీ వరకు పాండురంగడి ఉత్సవాలు



**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** భక్తులను అనుగ్రహించి వారికోసం ప్రత్యక్షమైన దేవుళ్ళ గురించి పురాణాల్లో చదివామురాని,కలియుగంలో భక్తునికోసం భగవంతుడు సాక్షాత్కరించాడంటే నమ్మగలమా.. చిలకలపూడిలోని "కీరపండరీపురం" చరిత్ర చదివాక నమ్మక తప్పదండీ. చిలకలపూడి అనగానే చాలామంది మహిళామణులకు చిలకలపూడి బంగారం నగలు అవేనండీ రోల్డుగోల్డు నగలు గుర్తుకొస్తాయి. ఈ రోజుల్లో అవి కూడా ప్రియమయిపోతున్నాయిగానీ అంతక న్నా ప్రియమైంది చిలకలపూడిలో మరొకటి వున్నది. అదే పాండురంగడు స్వయంగా సాక్షాత్కరించిన కీర పండరీపురము. మచిలీపట్నం శివార్లల్లోవున్న చిలకలపూడిలో వున్న ఈ క్షేత్రానికి కీరపండరీపురం అనే పేరు ఎందుకు వచ్చిందో తెలియదు. పూర్వం ఇక్కడ దోస వ్రతం చేసేవారట. అంటే దోస విత్తులు నాటి, అవి పెరిగి కాయలు కాసేదాకా వాటిని సంరక్షించి, భగవంతునికి సమర్పించటం. అందుకనే కీర పండరీపురం అనే పేరు వచ్చి వుండవచ్చునని కొందరి అభిప్రాయం. ఈ క్షేత్ర నిర్మాణానికి కారకుడైన భక్త నరసింహమే అంతకుముందు కాకి బంగారంతో నగలు చెయ్యటంకూడా కనిపెట్టారని అంటారు.

1889 ఏప్రిల్ 4వ తేదీన విశాఖపట్టణము జిల్లా బొబ్బిలి తాలూ కాలోని ఉత్తరావెల్లి గ్రామములో విశ్వకర్మ కులస్తు లైన శ్రీ గంగాధరం, రామమ్మ దంపతులకు జ న్మించారు నరసింహం. ఈయనకి చిన్నతనంనుం చే దైవ భక్తి చాలా ఎక్కువ. తన 18వ సం.లో చిలకలపూడి వచ్చిన నరసింహంగారు ఇక్కడే వ్యాపారం చెయ్యటం మొదలుపెట్టి, కుటుంబ వ్యవహారాల్లో మునిగిపోయారు. క్రమంగా ఆయన మనసు దైవభక్తివైపు అధిక మొగ్గు చూపించి, పాండురంగ విఠలుని వైపు మళ్ళింది. నరసింహం ఒకసారి పండరీపురం వెళ్ళినప్పుడు అక్కడ శ్రీ మహీపతి గూండా మహరాజ్ అనే గురువు దర్శనమయింది. ఆయన నరసింహంకి పాండురంగోపాసన విధానం తెలిపి శ్రీ విఠల మంత్రముతో తులసిమాల ప్రసాదించారు. కొంతకాలం తరువాత శ్రీ విఠల మహామంత్ర రాజమునుకూడా ఉపదేశించి భక్త నరసింహం అనే పేరు పెట్టారు. గురువు ఆశీర్వచనంతో భక్త నరసింహం తన మనసులోని కోరిక, ఆలయ నిర్మాణంను తలపెట్టారు. శంఖుస్థాపనకోసం పండరీపురములోని చంద్రభాగానది లోని కొన్ని గులక రాళ్ళను ఉపయోగించ సంకల్పించారు. కానీ చంద్రభాగానది ఆ సమయంలో మహా ఉధృతంగా ప్రవహిస్తూ, ఈతగాళ్ళుకూడా నదినుండి రాళ్ళు తియ్యలేని పరిస్థితిగా వున్నది. అప్పుడు నరసింహం చంద్రభాగనది ని ప్రార్థించగా పుండరీక దేవాలయము పక్కన ఇసుక దిబ్బ ఏర్పడింది. నరసింహం పడవలో అక్కడికి వెళ్ళి నదిలోని ఇసుక, రాళ్ళు, నీరు సేకరించి తిరిగి వచ్చారు. ఆ ఇసుకలో ఒక చిన్న గుండురాయి దొరికింది. వాటన్నిటినీ పాండురంగని ముందుంచి, నరసింహం,వారి గురువుగారు ప్రార్ధన తన్మయత్వంలో వుండగా పాండురంగనినుంచి ఒక జ్యోతి ఆ గుండ్రని రాయిలో ప్రవేశించింది. ఆ రోజు రాత్రి పాండురంగడు నరసింహం కలలో సాక్షాత్కరించి, కీర పండరీక్షేత్రములో శ్రీ శుక్లనామ సంవత్సరం, కార్తీక శుద్ధ ఏకాదశి బుధవారం 13-11-1929 పగలు తన మూర్తి సాక్షాత్కరించగలదని తెలిపారు. నరసింహం సంతోషంగా తిరిగివచ్చి ఆలయ నిర్మాణం ప్రారంభించారు. కొంతకాలం తర్వాత గురువు మహీపతి మహరాజ్‌కి పాండురంగడు స్వప్న దర్శనమిచ్చి నిశిష్యునికోసం తాను తెలిపిన రోజున కీర పండరిపురంలో సాక్షాత్కరిస్తానని తెలుపగా వారు లేఖద్వారా నరసింహకి ఈ విషయం తెలియజేశారు. పాండురంగని విగ్రహం తప్ప ఆలయ నిర్మాణం పూర్తయినది.

పాండురంగని సాక్షాత్కార వార్త అందరికీ తెలిసి ఆ విశేషం దర్శించాలని ప్రజలు తండోపతండాలుగా వచ్చారు. అధికారులు, కొందరు పెద్దలు దీనిని నమ్మక గర్భగుడికి తాళంవేసి సీలు చేశారు. క్షణాలు గడుస్తున్న కొద్దీ నరసింహంకి ఆందోళన ప్రారంభమైంది. ఆంజనేయస్వామి ఆలయంలో ఆయనను ప్రార్ధిస్తూ తన్మయావస్థలో వుండగా ఆంజనేయుడు ఆయనకి అభయమిచ్చాడుట.. పన్నెండు గంటలయ్యేసరికి శ్రీ పాండురంగడు ప్రసన్నుడు కాకపోతే పండరీ క్షేత్రాన్ని ఇక్కడికి తీసుకువచ్చి స్థాపిస్తానని .పగలు పదిన్నర అయింది. దేవాలయమునకు వేసిన తాళం తీసి తలుపులు తీయటానికెంత ప్రయత్నించినా తలుపులు రాలేదు. భక్త నరసింహం అనేక ప్రార్ధనలు చేయగా తలుపులు తెరువబడి దివ్య తేజస్సుల మధ్య పాండురంగని విగ్రహ సాక్షాత్కరించింది. మూడు అడుగుల ఎత్తున్న ఈ విగ్రహం పండరీపురంలోని పాండురంగని విగ్రహమువలె నున్నది. అక్కడలాగానే భక్తులందరూ గర్భగుడిలోని పాండురంగని పాదములు తాకి నమస్కరించవచ్చు. తదుపరి భక్త నరసింహం సహస్రకోటి శ్రీ విఠలనామ యజ్ఞం తలపెట్టగా భారతావనిలో అనేకమంది ఈ యజంలో పాల్గొని శ్రీ విఠలనామంను వ్రాశారు. ఆ పుస్తకములన్నియు తగు పూజా విధానంతో ఆలయప్రాంగణములోని విఠల్ కోటి స్థూపములో నిక్షిప్తంగావించబడ్డాయి. శ్రీ పాండురంగని ఆలయానికి ఎదురుగా భక్త నరసింహంకి అభయమొసగిన ఆంజనేయస్వామి ఆలయం వున్నది. ప్రక్కనే వేరొక ఆలయంలో సహస్ర లింగ కైలాస మంటపము విరాజిల్లు తుంటే ఇంకొకపక్క రాధ, రుక్మిణి, సత్యభామ, అష్టలక్ష్ములకు వేరొక ఆలయము నిర్మింపబడ్డది. ఆరు ఎకరాల స్థలంలో నిర్మింపబడ్డ ఈ ఆలయాలకు చుట్టూ భక్త మందిరాలు. వాటిలోనే షిర్డీ సాయి బాబా మందిరం..దానికి ఎదురుగా అతి పురాతనమైన అశ్వత్థ వృక్షం, దానికింద చిన్న సిద్ధేశ్వరాలయం. 400 ఏళ్ళ పైనుంచి వున్న ఈ అశ్వద్ధ వృక్షం కింద భూగర్భంలో ఒక ఋషి ప్రాచీన కాలంనుంచి తపస్సు చేసుకుంటున్నారని, ఆయన ఇప్పటికీ వున్నారనీ, భక్త నరసింహంకి ఆయన దర్శనమిచ్చారనీ అంటారు. భగవంతుడు భక్త సులభుడు అని మరొకసారి నిరూపించిన నరసిహం 16-1-1974 సంవత్సరంలో పరమపదించారు. ఆ సమయంలో ఆయన శరీరంనుంచి విద్యుత్కాంతిలాంటి వెలుగు వెలువడి పాండురంగనిలో ఐక్యమందటం, సహస్రలింగ మంటపం వద్ద గంటలు ఓంకారనాదంతో మోగటం అనేకమంది చూశారంటారు.

దేవాలయ నిర్మాణ సమయంలోనే పాండురంగని ఆజ్ఞ ప్రకారం మహా మండపంలో సమాధి నిర్మించి దానిమీద ఒక రాయి పరచి వుంచి అవసరమైనప్పుడు తన శరీరాన్ని అక్కడ వుంచమన్నారు. అవిధంగానే చేసి అక్కడ ఆయన విగ్రహాన్ని స్థాపించారు. ఈ వార్తలకు సంబంధించి ఆనాడు వెలువడిన వార్తాపత్రికలు ఫ్రేము కట్టించి ఆలయంలో సందర్శకులకోసం వుంచారు. శ్రీ నరసింహం వారసులు ప్రస్తుతం ఆలయాన్ని నిర్వహిస్తున్నారు. సముద్ర తీరంలో వున్న ఈ ఆలయానికి, ఆషాఢ, కార్తీక మాసాల్లో జరిగే బ్రహ్మోత్సవాలకు మన రాష్ట్రంనుంచే కాక ఒరిస్సానుంచి కూడా అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతారు. ఈ ఆలయం ఇప్పటికీ భక్త నరసింహం సంతతివారిచేతే నిర్వహించబడుతున్నది. ముఖ్యంగాఈ కార్తిక మాసంలో పాండురంగడి ఉత్సవాలను తిలకించి స్వామి వారి దర్శనం కోసం వివిధ ప్రాంతాలనుండే కాకుండా భారతదేశంలోని పలు రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు ఈ క్షేత్రానికి విచ్చేసి సముద్రపు స్నానం ఆచరించిపాండురం గడి దర్శనం చేసుకోవడం అనాదిగా వస్తుంది. కృష్ణాజిల్లా ముఖ్యపట్టణమైన చిలకలపూడిలో వున్న ఈ ఆలయం చేరుకోవటానికి వివిధ ప్రాంతాలనుంచి రైలు, రోడ్డు మార్గాలున్నాయి. విజయవాడకి 82 కి.మీ. ల దూరంలో వున్నది.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి



## విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలి

## సెల్ టవర్ సిగ్నల్స్ ఆగకుండా చూడాలి

## కృష్ణాజిల్లా కలెక్టర్ డికె.బాలాజీ

**చల్లపల్లి, మేజర్ న్యూస్** : మొంథా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో రానున్న మూడు రోజుల పాటు అధికారులు అప్రమత్తంగా ఉండాలని కృష్ణాజిల్లా కలెక్టర్ డికె. బాలాజీ తెలిపారు. ఆదివారం సాయ ంత్రం చల్లపల్లి వచ్చిన ఆయన విద్యుత్శాఖ సబ్స్టేషన్ను పరిశీలించి విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడారు. అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలన్నారు. విద్యుత్ స్తంభాలు, మెటీరియల్, సిబ్బందిని అందుబాటులో ఉం చుకోవాలని సూచించారు. అనంతరం చల్లపల్లి తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని అధికారులతో సమీ క్షించారు. గ్రామంలో సెల్ టవర్స్ ఎన్ని ఉన్నాయని వివరాలడిగిన ఆయన తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్న సెల్టవర్ను పరిశీలించి సంబంధిత టెక్నీషియన్ను పిలిచి మాట్లాడారు. సెల్ సిగ్నల్స్ నిరంతరాయంగా కొనసాగాలనీ, సిగ్నల్స్ ఆగకుండా చూసుకోవాలనీ, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగితే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయినపుడు సెలవర్లకు ఆయిల్ వినియోగం ఎంత అవుతుందని ప్రశ్నించిన కలెక్టర్ ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేలా సిద్ధంగా ఉండాలన్నారు. పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడుతూ, గ్రామాల్లో పూరిళ్లలో నివసించే ప్రజలకు అవగాహన కల్పించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. రోడ్డువెంబడి గుడారాల్లో నివసించే ప్రజలు, శిధిల భవనాల్లో నివసించే వారిని సురక్షిత భవనాలకు చేర్చాల్సిందిగా ఆదేశించారు.

**సచివాలయ భవనంలో తహసీల్దార్ కార్యాలయాన్ని మార్చండి - కలెక్టర్**

చల్లపల్లి తహసీల్దార్ కార్యాలయం శిధిలావస్థకు చేరిఉండటం, వర్షాలకు పెచ్చులూడి పడుతున్ననేపథ్యంలో ఆ ఘంటసాల కృష్ణమోహన్ విజ్ఞప్తితో కార్యాలయ గదులను కలెక్టర్ పరిశీలించి పెచ్చులూడిన శ్లాబ్ను చూశారు. చల్లపల్లి ప్రధాన సెంటర్లో నిర్మాణం పూర్తిచేసుకుని ప్రారంభో త్సవానికి సిద్ధంగా ఉన్న సచివాలయ భవనంలోకి తహసీల్దార్ కార్యాలయాన్ని మార్చుకోవాలనీ, ఈ మేరకు ఆదేశాలు ఇచ్చినట్లు ఆస్ఐ ఘంటసాల కృష్ణమోహన్ను సూచించారు. చల్లపల్లి గ్రామ పంచాయతీకి వెల్ఫ్లా మిషన్ మంజూరు అయిందనీ, తుఫాను అనంతరం చల్లపల్లి వచ్చి అందచేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, విద్యుత్ శాఖ ఈఈ పులి శివనాగేశ్వరరావు, డిప్యూటీ సీఈవో ఆర్వీ, ఆనందకుమార్, ఇన్చార్జి ఏఈ బసవశాస్త్రులు, సూపరింటెండెంట్ అతావుల్లా, ఏఈలు బొప్పన శ్రీనివాస రావు, ధర్మేశ్వరరావు, చల్లపల్లి కార్యదర్శి పివి.మాధవేంద్రరావు, ఎలి ఎలీషా ప్రసాద్, కార్యదర్శులు, వీఆర్వోలు, రైతుసంఘం నేత హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.



## తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో ప్రజల అప్రమత్తంగా ఉండండి



### రెవెన్యూ డివిజన్లోని ప్రతి మండలంలో కంట్రోల్ రూమ్ ల ఏర్పాటు : ఆర్డిఓ హేలా షారోన్

**పామర్రు మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రకృతి విపత్తుల నిర్వహణ శాఖ సూచనల మేరకు రానున్న మూడు రోజుల్లో మొంథా తుఫాన్ కార ణంగా కృష్ణాజిల్లాలో ఈదురు గాలులు, భారీ నుంచి అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నదని హెచ్చరికలు జారీ అయ్యాయని ఉయ్యూ రు రెవిన్యూ డివిజనల్ అధికారి బి.యస్.హేలా షారోన్ తెలిపారు. మొంథా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో కృష్ణాజిల్లా కలెక్టర్ అన్ని మండల కేంద్రాలలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కంట్రోల్ రూములు ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. సదరు ఆదేశాల మేరకు ఉయ్యూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో గల తహశీల్దార్ కార్యాలయములలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసామన్నారు. ఉయ్యూరు రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయ కంట్రోల్ రూమ్ నెం: 08676232589, 8712693673, పెనమలూ రు తహశీల్దార్ కార్యాలయ కంట్రోల్ రూమ్ నెం: 9849908634, కంకిపాడు తహశీల్దార్ కార్యాల య కంట్రోల్ రూమ్ నెం: 9849903998, ఉయ్యూరు తహశీల్దార్ కార్యాలయ కంట్రోల్ రూమ్ నెం: 9849903974, తోట్లవల్లూరు తహశీల్దార్ కార్యాలయ కంట్రోల్ రూమ్ నెం: 9849904000, పమిడిముక్కల తహశీల్దార్ కార్యాలయ కంట్రోల్ రూమ్ నెం:9908664623, పామర్రు తహశీల్దార్ కార్యాలయ కంట్రోల్ రూమ్ నెం: 9849903991, మొవ్వ తహశీల్దార్ కార్యాలయ కంట్రోల్ రూమ్ నెం: 9908664611 ఏర్పాటు చేశామన్నారు. కావున మంతా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ఉయ్యూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకొనవలసినదిగా కోరారు. అదేవిధంగా వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పసి పిల్లలు ఉన్నవారు, శిథిలావస్థ భవనంలో నివసిస్తున్నవారు, పూరి గుడిసెలో నివసిస్తున్నవారు, లోతట్టు ప్రాంతాలలో నివసిస్తున్నవారు ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు లేదా ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రమునకు వెళ్లవలసిందిగా విజ్ఞప్తి చేశారు. అత్యవసర సహాయం కొరకు పైన తెలిపిన కంట్రోల్ రూమ్ నెంబర్లను లేదా మీ గ్రామ పరిధిలో గల గ్రామ సచివాలయంలో సంప్రదించవలసినదిగా సూచించారు. కావున ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకొని సురక్షిత ప్రాంతాలలో ఉండవలసిందిగా ఆర్డిఓ హేలా షారోన్ విజ్ఞప్తి చేశారు.



## జాతీయ స్థాయి కళా ఉత్సవ్కు జిల్లా విద్యార్థుల ఎంపిక



**గుడ్లవల్లేరు అక్టోబరు 26 మేజర్ న్యూస్** : జాతీయ స్థాయి కళా ఉత్సవ్కు కృష్ణాజిల్లా విద్యార్థులు ఎంపి కైనట్లు అంగలూరు ఉపాధ్యాయ శిక్షణా సంస్థ (డైట్) ప్రిన్సిపాల్ కె.లక్ష్మీనారాయణ ఆదివారం విలేకరులకు తెలిపారు. శనివారం విజయవాడలో జరిగిన స్టేట్ లెవల్ పోటీల్లో తలపడిన జిల్లా విద్యా ర్థులు విజయం సాధించారన్నారు. ఒకే జిల్లానుండి అత్యధికంగా మూడు విభాగాల్లో, జాతీయ స్థాయి పోటీలకు మన జిల్లా విద్యార్థులు ఎంపికయ్యార న్నారు. మన ఉమ్మడి జిల్లా నుండి రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ్లో పాల్గొని... అత్యుత్తమ ప్రతిభ కనబ రిచి... మన జిల్లా ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో చాటార న్నారు. విద్యార్థినీ విద్యార్థులకు వారి వెన్నంటి ఉం డి సహాయ సహకారాలు అందించిన ఉపాధ్యాయు లు, హెచ్ఎమ్లను ఆయన అభినందించారు.



## కనులపండువగా శ్రీ వెంకటేశ్వరుని కల్యాణం



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్** : దోకిపర్రు భూ సమేత శ్రీ వెంక టేశ్వర స్వామివారి ఆలయంలో ఆదివా రం స్వామివారి కల్యా ణాన్ని మెయిల్ అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వెంకట కృష్ణారెడ్డి, సుధారెడ్డి ఆధ్వర్యంలో కనులపండువగా వేద పండితులు వేద మంత్రోచ్ఛరణ నడుమ కనులపండువగా నిర్వహించారు. ఈ కల్యాణంలో అధికసంఖ్యలో పాల్గొన్న భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు.

## రేపు కొండలమ్మ దేవస్థాన 17వ వార్షికోత్సవం



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ అక్టోబరు 26** : మండలంలోని వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థాన 17వ వార్షికోత్సవ వేడుకల్ని మంగళవారం నిర్వహించను న్నారు. ఈ విషయాన్ని ఆలయ ఈఓ ఆకుల కొండలరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్రావు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారికి వివిధ పుష్పాలతో పుష్పార్చనను వేద పండితులు నిర్వహించ నున్నారని చెప్పారు. కావున భక్తులెల్లరూ విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించవలసిందిగా కోరారు.

## గరికపర్రులో కోటి సంతకాల సేకరణ



**తోట్లవల్లూరు మేజర్ న్యూస్** : నియోజకవర్గ పరిధిలోని తోట్లవల్లూరు మం డలం గరికపర్రు గ్రామం లో మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ ఆదే శాలమేరకు ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం గ్రామంలోని ఇంటింటికి తిరిగి వైయస్సార్ కాం గ్రెస్ పార్టీ నాయకులు సంతకాల సేకరణ చేశారు. గ్రామ కన్వీనర్ దోసరి సుధాకర్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకులుగా రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ సెక్ర టరీ నడకుదురు రాజేంద్ర, మాజీ సర్పంచ్ ఉకోటి పరుశురామయ్య, సోమ నా శ్రీను, మైనేని తారచందు, వీరంకి రాము, అన్నవరపు హరీష్, గేరా రాణి, వీరంకి బాలు, కోట రామకృష్ణ, కొణతం సాంబశివరావు, ముసిబోయి న కొండలు, బోలెం బుడ్డియ్య, మెరుగు నాగరాజు, వీరంకి కృష్ణ, నియోజక వర్గ స్టూడెంట్ వింగ్ అధ్యక్షులు చాట్ల కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## మూడే సుశీల అమృతోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**తోట్లవల్లూరు మేజర్ న్యూస్** : మండల పరిధిలోని బొడ్డపాడు గ్రామ సర్పం చ్ మూడే శివశంకరరావు తల్లి మూడే సుశీల అమృతోత్సవం (పెదకర్మ) కా ర్యక్రమంలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా సుశీల చిత్రపటానికి పూలమా లవేసి నివాళులర్పించారు. అనంతరం శివశంకరరావు కుటుంబ సభ్యులను పరా మర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వర రావు, తోట్లవల్లూ రు మండల పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరామ ప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు జక్కా శ్రీనివాసరావు, చింతపల్లి వెంకటేశ్వరరావు, వంశీ కృష్ణ రెడ్డి, చాట్ల రమేష్, కృష్ణాపురం డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ నాదెళ్ల సుబ్ర హ్మణ్యేశ్వరరావు, మైనేని వెంకట నరేంద్ర తదితరులు పాల్గొని సుశీల చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

## ఇంటి బాటపట్టిన గురుకుల బాలికలు



చల్లపల్లి, మేజర్ న్యూస్ : మొంథా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలకు సెలవులు ఇవ్వటంతో చల్లపల్లిలో వసతి గృహాల్లో ఉంటున్న బాల బాలికలు ఇంటిబాటపట్టారు. ప్రధానంగా చల్లపల్లి గురుకుల పాఠశాల, కళాశాలలో బాలికలు మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత ఇళ్లకు బయలుదేరారు. తల్లిదండ్రులు చల్లపల్లి నారాయణరావునగర్లో ఉన్న గురుకుల విద్యాసంస్థకు వచ్చి తమ పిల్లలను ఇళ్లకు తీసుకువెళ్లారు.

## పాగోలులో సీసీ రోడ్డు నిర్మాణం



చల్లపల్లి, మేజర్ న్యూస్ : జిల్లాపరిషత్ నిధులతో చల్లపల్లి మండలం మేకావారిపాలెంలో సీసీ రహదారి నిర్మాణం చేపట్టారు. రూ. 10లక్షల వ్యయంతో గ్రామంలో మూడు సీసీ రహదారులు నిర్మిస్తుండగా, చల్లపల్లి జడ్పీటీసీ సభ్యురాలు రాజులపాటి కళ్యాణి భూమిపూజ చేసి పనులు ప్రారంభించి పనులు పర్యవేక్షించారు. బీసీ కాలనీలో రహదారి నిర్మాణానికి కృషిచేసిన జడ్పీటీసీకి స్థానికులు కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోట శ్రీనివాసరావు, ప్రముఖులు రాజులపాటి శివప్రసాద్, వార్డు సభ్యురాలు రాజులపాటి రామలక్ష్మి, గ్రామస్థులు ఈడే వెంకటేశ్వరమ్మ, రాజులపాటి నాగజ్యోతి, మాణిక్యం, వెంకటేశ్వరమ్మ, నాంచారయ్య, వెంకటేశ్వరరావు, సురేష్, సుబ్బారావు, పెద్దనరసారావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ నేత శీలంనేని సాంబశివరావును పరామర్శించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ : మండలం రాయనపాడు గ్రామ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు శీలంనేని సాంబశివరావును మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ఆదివారం పరామర్శించారు. ఇటీవల ఆయన గుండెకు సంబంధించిన శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ రాయనపాడులోని ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సాంబశివరావును పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహాలు పాటించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయనకు సూచించారు. ఎన్డీఏ కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## దాములూరు సొసైటీ త్రిసభ్య కమిటీ ప్రమాణస్వీకారం



జి.కొండూరు మేజర్ న్యూస్ : దాములూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం త్రిసభ్య కమిటీ ప్రమాణస్వీకారం ఆదివారం జరిగింది. సొసైటీ చైర్మన్ గా నల్లూరు అప్పారావు, సభ్యులుగా బొడ్డు చిన్నమ్మాయి, షేక్ ముస్తఫా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు త్రిసభ్య కమిటీని అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యాల మేరకు రైతులకు విశేష సేవలందించాలని వారికి సూచించారు. రాజకీయాలకు అతీతంగా సొసైటీ సభ్యులకు రుణాలు, పథకాలు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్రతికుండగానే చంపేశారు....!!

అధికారుల లీల.. బాధితుడి గోల..

మంటగలుస్తున్న మానవత్వం...!






తిరువూరు మేజర్ న్యూస్ : ఎటు పోతుంది ఈ సమాజం, వాళ్ళిద్దరూ ఒకే తల్లి కడుపులో రక్తం పంచుకొని పుట్టిన అన్నదమ్ములు, అన్నకి తెలియకుండా.... అన్నకి రావాల్సిన వాటా భూమి అన్నకు దక్కకుండా తమ్ముడు కైవసం చేసుకున్న విచిత్ర కథ, ఆస్తికోసం ఓ తమ్ముడు బతికుండగానే అన్నను చంపేశాడు, మంచి, మానవత్వం మరిచిపోయి మనిషి కర్కుస్యుడుగా మారిపోతున్నాడు, తన స్వార్ధాపెక్షతో మనుషుడు బ్రతుకుతున్నాడన్న విషయం ఈ సంఘటనతో తేటతెల్లమవుతుంది, సమాజంలో ఒక సామెత నానుడి కూడా ఉంది బావ బావమరిది బ్రతుకు కోరితే అన్నదమ్ములు చావు కోరుతారన్న సామెత ఆ తమ్ముడు ఇక్కడ నిజం చేసి చూపించాడు....

బాధితుడు మేకల ఇస్సాకు మేజర్ న్యూస్కి తెలిపిన వివరాల ప్రకారం తిరువూరు నియోజకవర్గం ఏ.కొండూరు మండలం కమ్మంపాడు గ్రామానికి చెందిన మేకల గాబ్రియేలు, కమలమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు ఇందులో పెద్దవాడు మేకలు ఇస్సాకు, అతని సోదరుడు, వీరి తండ్రిగారైన గాబ్రియల్ నుండి వచ్చిన ఆస్తి 80 సెంట్లు విస్తీర్ణం ఉన్న భూమి అట్లప్రగడ గ్రామ రెవెన్యూ పరిధిలో హైవే రోడ్డుకు అనుకొని వుంది, ఈ భూమి అత్యంత ఖరీదు కలిగి ఉండడమే తన పాలిట శాపంగా మారింది, తండ్రి సంపాదించిన ఆస్తి కావడంతో దాన్ని ఇద్దరు సరివాటాలుగా పంచుకోవాల్సి ఉంటుంది, అయితే తల్లితండ్రులు చనిపోవడంతో పూర్వార్జితమైన ఆస్తి మీద తన తమ్ముడుకు దుర్బుద్ధి పుట్టిందని తెలిపారు. దీంతో భూమి తనకు ఒక్కడికే సొంతం అయ్యేలా ప్రణాళికలు రచించుకొని రంగం సిద్ధం చేసుకున్నడు, తన తండ్రి కి చెందిన వ్యవసాయ భూమి 80 సెంట్లు విస్తీర్ణం అట్ల ప్రగడ రెవిన్యూ గ్రామ పరిధిలో ఉంది. అట్టి భూమిని తమ్ముడు 80 సెంట్లు విస్తీర్ణం కలిగిన వ్యవసాయ భూమిని తన పేరు మీద ఆన్ లైన్ లో నమోదు చేయించుకొని పాస్ బుక్ చేయించుకున్నాడు. ఖాతా నెంబరు 1072, సర్వేనెంబర్ 202/1డి 46 సెంట్లు విస్తీర్ణం, సర్వేనెంబర్ 202/1సి 34 సెంట్లు విస్తీర్ణంను అధికారుల వద్ద అన్నను చంపేసి భూమిని తన పేర ఎక్కించుకున్నాడు. ఈ భూమికి సంబంధించి 28 జనవరి 2024 న తమ్ముడి పేరున మ్యూటేషన్ చేయబడి ఉంది. అత్యంత గోప్యంగా అధికారులు రహస్యంగా అన్నకు కూడా రావాల్సిన భూమిని అధికారుల వద్ద రికార్డులు పరంగా అన్నను చంపేసి గుట్టు చప్పుడు కాకుండా పని ముగించాడు. దొంగ ఏనాటికైనా దొరకకపోతడా అన్న సామెత చందాన కాలం కలిసి రావడంతో ఈ బాగోతం బయటపడింది.

### బయటపడిన బండారం

ఇటీవల కాలంలో ప్రభుత్వం రైతులకు యూరియా బస్తాలు పంపిణి చేయడం జరిగింది. దీనిలో భాగంగా యూరియా బస్తాల కోసం పాస్ బుక్, పహానీలు ఇవ్వాల్సి ఉంటుంది. ఆ సందర్భంలో 80 సెంట్లు భూమి మొత్తం తన తమ్ముడు పేర రెవిన్యూ రికార్డుల్లో ఉన్న సంగతి అక్కడ అన్నకు బయటపడింది. ఈ విషయం తేటతెల్లం కావడంతో కంగుతున్న ఇస్సాకు అయోమయానికి గురయ్యాడు.

### నీ పేర మార్చాలంటే లక్ష కావాలి.... అధికారులు డిమాండ్

విషయం తెలిసి కంగుతిన్న ఇస్సాకు ఆవేదనతో ఉరుకులు పరుగులు పెట్టాడు, అధికారులు కనికరించలేదని కన్నీరు మున్నీరు అయ్యాడు. ఈ విషయమై అధికారులు వద్దకు వెళ్లి జరిగిన విషయాన్ని చెప్పగా నువ్వు చచ్చిపోయావంటగా అని అధికారులు అడిగారు అని బోరున విలపించాడు. నేను బతికుండగానే అధికారులు, తోడబుట్టిన వారు నన్ను చంపేయడం తీవ్రంగా మనస్సు కలిచి వేసిందని ఆవేదన వ్యక్తపరిచాడు. ఒకరోజు కమంపాడు లోని రాజస్థాన్ టి స్టాల్ దగ్గర దుర్గగుడి డ్యూటీకి విజయవాడ వెళ్లటానికి బస్ స్టాప్ దగ్గర ఉన్న సంబంధిత అధికారిని ఇస్సాకు వెళ్లి నా పరిస్థితి ఏమిటని అడగడంతో నీ పేరు మార్చడానికి ఎంతిస్తావని ఆ అధికారి అడగటంతో నేను పేదవాడినీ నా దగ్గర ఏముంది దయచేసి నా భూమి నాకు ఇప్పించండి అని కాళ్ళు వేళ్ళ ప్రాధేయపడ్డ అది కోటి రూపాయలు విలువ చేస్తుంది లక్ష రూపాయలు ఇవ్వాల్సిందేనని కరాకండిగా చెప్పాడని ఇస్సాకు బోరున ఏడ్చాడు. మీ తమ్ముని తీసుకురమ్మని చెప్పడంతో వెంటనే అదేమిటి అతని పేరున ఎక్కించేటప్పుడు నన్ను ఎందుకు పిలవలేదు ఇప్పుడు ఆయనను పిలవమని ఎందుకు చెప్పుతున్నారని ఆ అధికారిని అడగగా సమాధానము లేకుండా వెళ్లిపోయాడు.

**మూడు నెలలుగా తిరుగుతున్నా..** మూడు నెలలుగా నా భూమి నా పేరు పై ఎక్కించండి అంటూ చెప్పులరిగేలా.... కాళ్ళు నొప్పులు పుట్టేలా కార్యాలయం చుట్టూ తిరుగుతున్న ఏ ఒక్క అధికారి కనికరించడం లేదని నాకు దిక్కు ఎవరని ఏడ్చాడు. ఇట్టి విషయంపై సమగ్ర విచారణ జరిపి అవినీతికి పాల్పడిన అధికారులను, మోసపూరితంగా వ్యవహరించిన తన సోదరుడిపై ఉన్నత అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని బాధితుడు కోరుతున్నాడు. అధికారులు ఎటువంటి చర్యలు చేపడతారో వేచి చూడాల్సిందే పూర్తి వివరాలతో మరో కథనం మీ ముందుకు...!!

# కృష్ణాజిల్లా రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు

### స్కేటింగ్ పోటీలలో ప్రతిభ కనబర్చిన చిన్నారులు

### గెలుపొందిన స్కేటర్లకు పతకాలు ప్రధానం



గన్నవరం, అక్టోబర్ 26, మేజర్ న్యూస్ : కృష్ణాజిల్లా రోలర్ స్కేటింగ్ పోటీలు గన్నవరం మండలం పురుషోత్తపట్నం రోడ్డులోని హరివిల్లు వెంచర్లో నిర్వహించారు. కృష్ణాజిల్లా స్పీడ్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ 2025, దీనిని రోలర్-స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఆర్.ఎస్.ఎఫ్.ఐ), ఆంధ్రప్రదేశ్ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ (ఏపీ.ఆర్.ఎస్.ఏ) గుర్తించాయి. ఈ ఛాంపియన్‌షిప్ 2025 అక్టోబర్ 11 నుండి 2025 అక్టోబర్ 13 వరకు జరిగాయి. గన్నవరం కేసరపల్లికి ప్రాతినిధ్యం వహిస్తున్న టీమ్ స్టార్స్ ఆన్ వీల్స్ ప్రతిభ దృఢ సంకల్పానికి అద్భుతమైన ప్రదర్శనగా నిరూపించబడింది. వారి అంకితభావంతో కూడిన కోచ్ నాని మార్గదర్శకత్వంలో జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న 14 మంది ఉత్సాహభరితమైన స్కేటర్లు, 9 మంది యువ స్కేటర్లు ఈ సందర్భానికి తగినట్లుగా ఎదిగి పోడియం ఫినిషింగ్‌లను సాధించారు. అద్భుతమైన పతకాలను సాధించారు.

ఈ పాతకాలను విజయవాడ గాంధీనగర్ లో గల ఎ పి ఫిలిమ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ హాల్లో విజేతలకు బహుమతులు అంద చేశారు లోని ఈ జట్టు బహుళ విభాగాలలో అత్యుత్తమ ప్రదర్శనలను అందించింది. గట్టి పోటీని ఎదుర్కొని ఈవెంట్ అంతటా నిజమైన క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించింది. అనంతరం స్కేటింగ్ లో పాల్గొన్న చిన్నారులు, వారి తల్లి తండ్రులు పోటీలు నిర్వహించిన హరివిల్లు వెంచర్ లో కోచ్ నాని తో కలసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మెడల్స్ గెలిచిన చిన్నారుల తల్లితండ్రులు కోచ్ నానికి కృతజ్ఞతలు తెలిపారు..

**పతక విజేతలు:** రుషిల్ (రజతం, కాంస్య, కాంస్య), మోక్షిత (బంగారం, వెండి, కాంస్య), ఆరోన్ (రజతం), అర్హ (2 కాంస్య), ఆయాన్ (బంగారం, కాంస్య), కార్తికేయ (2 కాంస్య), అనన్య (2 రజతం), జ్ఞాన్విక (కాంస్య), శాన్విక (రజతం) పతకాలు సాధించి పలువురు మన్ననలను పొందారు.

# ప్రతి అర్జిని చాలా శ్రద్ధగా పరిశీలిస్తున్నాం.. సీఎం దృష్టికి తీసుకెళ్తాం...

**ప్రతి ఒక్కరికి తగిన సహాయం అందేలా చూస్తాం : సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా మహేశ్వరరావు**





**విజయవాడ సెంట్రల్, మేజర్ న్యూస్ :** ఆదివారం ఉదయం సింగ్ నగర్ లోని సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజన్ శ్రీనగర్, 61వ డివిజన్ పాయకాపురం, శాంతి నగర్, 63వ డివిజన్ రాజీవ్ నగర్ ప్రాంతాలకు చెందిన 25 మందికి రూ.10,77,262లు విలువ చేసే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చెక్కులను ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ సెంట్రల్ నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందిన అనంతరం వారి వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేశారు అని, ఆ దరఖాస్తులను పరిశీలించిన అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 25 మందికి మంజూరైన రూ.10,77,262 మొత్తానికి సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిత్యం అందజేస్తున్నామని వివరించారు, ఈ ప్రక్రియ ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో సహాయం అందేలా చూస్తున్నామని, ఇది ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను తెలియజేస్తుందని, ముఖ్యమంత్రి సహాయనిధి అనేది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, అది ప్రజలకు ఆపదలో ఉన్నప్పుడు అండగా నిలిచే ఒక భరోసా అని అన్నారు. గతంలో కూడా 2014 నుండి 2019 తాను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు, దాదాపు 30,00,00,000 (ముప్పై కోట్ల రూపాయలు) విలువైన సహాయాన్ని అందించడం జరిగింది అని, ఇది ప్రజలకు మా నిబద్ధతకు నిదర్శనం ఆని ఈరోజు కూడా ఒక పని చేసేశాసనసభ్యుడు ఉంటే, ప్రజలకు ఎంత మేలు జరుగుతుందో, వారి సమస్యలు ఎలా పరిష్కరించబడతాయో, ఏ విధంగా పని జరుగుతుందో ప్రజలు మీడియా ద్వారా ప్రజలు మా పనితీరును నిశితంగా గమనిస్తున్నారు అని అన్నారు. మా కార్యక్రమాలు ప్రజలకు చేరువవుతున్నాయి నిత్యం కూడా ప్రతి డివిజన్ నుంచి మా కార్యాలయానికి వచ్చిన ప్రతి అర్జీని, ప్రతి ముఖ్యమంత్రి సహాయ నిధి అప్లికేషన్‌కు చెక్కు తీసుకొచ్చి వాళ్లకి అందజేస్తున్నాం అని, ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, ప్రతి దరఖాస్తుదారుడికి న్యాయం జరిగేలా చూస్తున్నామని అన్నారు. ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా దాదాపు 140 (నూట నలభై) రకాల జబ్బులకి ఉచిత వైద్య సేవలు అందించబడుతున్నాయి ఇది పేద ప్రజలకు ఒక వరం లాంటిది. వైద్య ఖర్చులు భరించలేని వారికి ఇది గొప్ప ఊరట అని, ప్రైవేట్ హాస్పిటల్‌లో వైద్యం చూపించుకొని, బిల్లులు తెచ్చుకుంటే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వారికి ఆర్థిక సహాయం అందించబడుతుంది అని, ఇది అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలుస్తుంది అని, ఇది కాకుండా రూ.25,00,000 (ఇరవై ఐదు లక్షల రూపాయలు) ప్రతి మనిషికి హెల్త్ ఇన్సూరెన్స్ కూడా ఈ ప్రభుత్వం అందిస్తుంది, ఇది ప్రజల ఆరోగ్య భద్రతకు భరోసా ఇస్తుంది అని కూటమి ప్రభుత్వం నిత్యం ప్రజలు బాగుండాలి ప్రజలకి ఏ అనారోగ్యం వచ్చినా, ప్రభుత్వం ఆదుకోవాలనే ఉద్దేశంతో చేస్తున్నాం అని, ఈ పనులన్నీ ప్రజల సంక్షేమం కోసమే ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సు మా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని తెలియజేసారు. సహాయం పొందిన లబ్ధిదారులు ఎమ్మెల్యే బొండా ఉమాకి, ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడుకి తెలుగుదేశం ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ఘంటా కృష్ణమోహన్, మాజీ కార్పొరేటర్ ఎరుబోతు శ్రావణి, డివిజన్ అధ్యక్షులు లబ్బా వైకుంఠం, ఆకుల సూర్యప్రకాష్, గడ్డం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు కోలా శ్రీను, అమ్మారావు, దాట్ల రాజేష్, క్లస్టర్ ఇంచార్జ్ బత్తుల కొండ, దాసరి కనకారావు, సెంట్రల్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయశ్రీ, ఇన్చార్జులు మోతుకూరి కాసిం, కాకొల్లు మహేంద్ర నాథ్ (బేబీ ), దాసరి దుర్గారావు, నాయకులు దేవరపు మాల్యాద్రి, స్వామి,ప్రసాద్, సుల్తానా, సిహెచ్.రఘు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధికారులు ముందుస్తు జాగ్రత్తలు చేపట్టాలి



**కలెక్టర్ లక్ష్మీశాతో పోన్‌లో మాట్లాడిన ఎంపీ కేశినేని శివనాథ్**

**ప్రజలు అప్రమత్తంగా వుండాలని సూచన**

**అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచన**

**అకాల వర్షాలు నేపథ్యంలో సీజన్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి**

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఈనెల 27 నుంచి 29 వరకు మూడు రోజుల పాటు మొంథా తుఫాన్ కారణంగా ఎన్టీఆర్ జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం వుందని వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికలు దృష్టిలో పెట్టుకుని ఎంపీ కేశినేని శివనాథ్ ఆదివారం కలెక్టర్ లక్ష్మీశాతో పోన్‌లో మాట్లాడారు.

గత అనుభవాలు దృష్టి లో పెట్టుకుని ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో చేపడుతున్న ముందస్తు చర్యల వివరాలు అడిగి తెలుసుకున్నారు. తుఫాన్ రావటానికి ముందే ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించేందుకు సంబంధిత అధికార యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టిసారించి.. అవసరం మేరకు పునరావాస శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. విజయవాడ అర్బన్ పరిధిలోని కొండ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని.. గర్భిణీలు, వృద్ధులకు పరిస్థితిని బట్టి ముందే పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం కల్పించాలని సూచించారు. కొండచరియలు విరిగిపడే ప్రమాదమున్న ఆవాసాల్లోని ప్రజలకు ముందుజాగ్రత్తగా పునరావాస కేంద్రాల్లో ఉంచి సౌకర్యాలు కల్పించాలన్నారు.. తుఫాన్ నేపథ్యంలో సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగానే గ్రామాలు, పట్టణాల్లోని ప్రజలకు వైద్య శిభిరాలు ఏర్పాటు చేసి ఆరోగ్య సేవలు అందించాలన్నారు. అలాగే కృష్ణానదీ పరివాహక ప్రాంతాల్లో ప్రజల నదీ తీరాలకు వెళ్లకుండా బందోబస్తు ఏర్పాటు చేసి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కృష్ణానదితో పాటు బుడమేరు, మున్నేరులోని ప్రవాహాలను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. జిల్లాలో వరద ప్రభావిత మండలాలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, వైద్య ఆరోగ్యం, అగ్నిమాపక, పౌర సరఫరాలు, మునిసిపల్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.



## స్విమ్మర్ కార్తీక్ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**కృష్ణాజిల్లా కలెక్టర్ డికే బాలాజీ**

**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ ఛాంపియన్షిప్ 2025 పోటీల్లో విజేతగా నిలిచిన జిల్లా పంచాయతీ అధికారిణి డాక్టర్ జె అరుణ ముద్దుల తనయుడు కార్తీక్ ను కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తన ఛాంబర్ లో శనివారం ఘనంగా అభినందించారు. చిన్న వయసులోనే ఎంతో సాహసంతో కూడిన పోటీలలో చిరంజీవి కార్తీక్ రాణించడం వెనుక మాతృమూర్తి అరుణ ప్రోత్సాహం పలువురికి స్ఫూర్తిదాయకమన్నారు. భవిష్యత్తులో కార్తీక్ మరెన్నో ఉన్నత శిఖరాల అధిరోహిస్తూ జన్మనిచ్చిన తల్లిదండ్రులకురాష్ట్రానికి మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని బాలాజీ ఆకాంక్షించారు. కార్యక్రమంలో డి పీ ఓ జే.అరుణ పలువురు జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## గుండె ఆపరేషన్‌కు సీఎం సహాయనిధి సాయం

**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** 18వ డివిజన్ చెందిన వేముల రమాదేవికి గుండె ఆపరేషన్ నిమిత్తం లక్ష 75 వేల ఎల్‌ఓసి చెక్కును ఆదివారం డివిజన్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా 18వ డివిజన్ అధ్యక్షులు వేముల దుర్గారావు మాట్లాడుతూ ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా ముందుండే వ్యక్తి శాసనసభ్యులు గద్దె రామ మోహన్ ముందు వరసలో ఉంటారనే దానిలో ఏ అనుమానం లేదన్నారు. రమాదేవికి గుండె ఆపరేషన్ చేయాలని డాక్టర్ పళ్లెం పెద్దేశ్వర రావు చెప్పడంతో వారు పేదవారు అని నేను సీఎం సహాయని నుండి సహాయం చేపిస్తానని ఎమ్మెల్యే డివిజన్ పార్టీ అధ్యక్షులకు మాట ఇవ్వటం జరిగిందని, ఇచ్చిన మాట ప్రకారం ఆమెకు సీఎం సహాయ నిధి నుండి 1,75,000 ఎల్ వో సి చెక్కును ఇవ్వడం జరిగింది. కూటమి ప్రభుత్వం వచ్చిన దగ్గర నుండి ప్రతిరోజు ప్రతి డివిజన్లో ఏదో ఒక రూపంలో ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగిందని రామ్మోహన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పగడాల వెంకటేశ్వర్ రెడ్డి, మర్రి వెంకట సుబ్బయ్య, కొమెర శ్రీను, మర్రి వెంకటరమణ, అంబటి కాశి, వేముల ఎల్లయ్య, అప్పుల బాబు జోజి, తదితరులు పాల్గొన్నారు.

## షాబు ఖారి బాబా దర్గాలో అన్న ప్రసాదం



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్ :** కొండపల్లి బీ కాలనీ వద్ద వేంచేసి ఉన్న హజ్రత్ సయ్యద్ షాబు ఖారి ఖాదరి బాబా దర్గాలో లోక కళ్యాణం, సమ సమాజం కోసం అందరూ ఆయురారోగ్యాలతో శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని మహా దివ్య అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్న సమారాధన కార్యక్రమం చీమలపాడు బాబా అలుపెరగని అన్నదాత సూఫీ మహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరి బాబా వారి దివ్య ఆశీస్సులతో జంపని ఏ ఏ బి ఎస్ టి ఏ దర్బార్ పీఠాధిపతి ఆత ముహమ్మద్ నిజాముద్దీన్ నిజామీ షా తాజ్ ఖాదరి బాబా( నిజాం బాబా) వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కుల మతాలకు అతీతంగా బాబా వారి భక్తులు వేలాదిమంది పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. దివ్య దర్గాలో చాదర్, పూలు, గంధం సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో బడే సజ్జాదా నషీన్ మహమ్మద్ జాఫర్ షరీఫ్ షా తాజ్ ఖాదరి, హజరత్ సూఫీ బాబా అల్తాఫ్ రజా ఖాదరి బాబా వారు పలువురు పాల్గొన్నారు.




## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ టౌన్, నందిగామ రూరల్, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో

ఫోన్ : 9642 980 999